# పాదరక్షయణం అను ప్రమోషన్ల కథ

## వాకాటి పాండురంగ రావ్

"అహో! అహో!" అనుకున్నాడు అహోబలరావు.

అతడి కళ్ళు డబల్ ప్రకాశవంతమయ్యాయి. తెలవారి ఏమెన్మోంటమకతో చేయి ఒప్పు కోయకరాల్ అని వాక్కుకున్నాడు.

అయినా ఓ ప్రయత్నం చేద్దామ అను కున్నాడు. అత్తరాల్ మనింజనీర్ నేస్తం "1/20" వున్నాడుగరా అని ... రువేసు కున్నాడు, కాని తీవిరుంపతెగ ఇది కన్స్ట్ర క్షన్ వారిది కారాయె. మెటీరియ... వారి దయిపోయె. సెకండ్ లోయెస్ట్ టెండర్ లా విలవిలాడిపోయాడు.

—ఇంతకీ కంట్రాక్టర్ అ...బలం యొక్క ... గిలిగింతలు ...ట్టిందేవి టండీ అంటే ఆదివారం దినపత్రి లో రెండు కాలమ్సునిండా పరచుకొని వున్న ఆ టెండరు ప్రకటన!!

"గ్లోబల్ టెండరు నోటీసు నెం. 88/AD/4587 4....కావలెను. ప్రపంచ వ్యాప్తంగా పాదరక్షలు సరఫరా చేయడంలో అనుభవము, దక్షత ...ర్హత కల్గిన తయారీదారుల నుండి / ... దారు నుండి మూడు ఒకటోరకం జోళ్ళ-పన్నెండో వెంబరవి పదహారే ...డానికి టెండర్లు కోరబడుచున్నవి. ...ళ్ళను హిప్పోపోటమస్ తోలు సైజ్ ...లుతో చేయాలి. అవి పదకొండేళ్ళదాక ...సెంటి మీటరయినా అరగవు అని హామీ ...వ్వాలి.

టెండరు ఫారం ధర రు. 128 ...47 పైసలు, ఫారము తదితర వివరాలూ ...-2-81 లోగా ఈ క్రింది వారికి రాసి పొం... లెను.

కంట్రోలర్ ఆఫ్ మానిటరీ ఫైర్స్
ప్రాజెక్ట్స్ కన్స్ట్రక్షన్ & క...
యేషన్ కార్పొరేషన్
...న్యూ నెహ్రూ ప్లేస్ కొత్త ఢిల్లీ-"

ధరావతు 1629-82 పైసలతో సహా టెం డరుఫారాలు చేరవలసిన ఆఖరు తేది 29–2–1981 అనివుంది.

అహోబలరావ్ పదే పదే ఆలోచించ సాగాడు.(అంతే....పాపం, మిగతావ్వుడు ఆలో చించడానికి తీరిక వుండదతనికి. ఊకుల నుండి కోట్లకు, తెలుపు నుండి నలుపుకు, దక్షిణం నుండి ఉత్తరానికి, రాష్ట్ర రాజధాని నుండి కేంద్ర రాజధానికి ఇలా పెరుగుతూ వుండే వాడికి ఆలోచన ఏల? నెలకో వెయ్యి పడేస్తే "ఆలోచనయే ఊపిరిగా బ్రతికే" వచ్చి పీను గులు సవాలక్ష మంది దొరుకుతుండగా అహో బల్ "థింక్" చేయక్కర్లేదు కదా....)

చీఫ్‌లను లొంగ దీయడం తెలుసు. విలే కరులను మేపి మచ్చిక చేసుకోవడంలో కొట్టిన పిండి. "కాన్ ఇంటర్నేషనల్" సభ్యత్వం ద్వారా బిగ్ షాట్సంతా పరిచితులే....ఇక నాయకుల్లా, టెలిఫోనెత్తితే పలికే వారు నెంబ రుకు పదిమంది చొప్పున వుండిరి. సిమెంటు అసలు వాడకుండానే అయిదారంతస్తుల భవ నాలు కట్టి బిల్లులు పాస్ చేయించుకోవడం వెన్నతో పెట్టిన విద్య. సిమెంటు దొరకదని కాదనుకోండి. సిమెంటుతో కట్టడం కన్న దానిని అమ్మడం లాభసాటి. ఎలిమెంటరీ మై డియర్ వాట్సన్...."లాభమేరా జీవితం! కోటు లేరా ఆశయం!"

కాని సిమ్మెంటుతోనో, ఇనుపకడ్డీలతోనో జోళ్ళు ఎలా తయారు చేయడం—దాన్తో ఏదో పెద్ద లాభం వచ్చి పడిపోతుందని కాదు. ఇదో ఛాలెంజీ! అందులోనూ విశ్వవ్యాప్తంగా అన్ని దేశాలూ పోటీ పడుతున్న ఈ కంట్రాక్టు సంపా దిస్తే మన దేశ ప్రతిష్ఠ ఇనుమడిస్తుంది కదా. అప్ప రాల్ ఎంత కంట్రాక్టరయినా దేశభక్తి కాస్తో కూస్తో నిద్రాణంగా వుంది—ఇలాటి-సమయాల్లో పెల్లుబికి వస్తుంది కదండీ....పోనీ అ... టి. సి. తోనే ఒక్క జత చేయించి మన వాళ్ళతో చెప్పించేస్తేనో....

-ఈ విధంగా అహోబలరావ్ అంతరంగం మీద ఆలోచనలు బిలబిల లాడాయి.

.... .... ....

యావద్భారతదేశాన్ని అంతగా కలవర పెట్టిన ఆ ప్రకటన వెనక బోలెడన్ని ఫైళ్ళు, మీటింగులు వున్నాయి.

ప్రా. కన్. కన్.కార్పొరేషన్ వారు బహు కార్య సాధకులు. వారు చేపట్టని పనులంటూ లేవు. వారు మధ్యాంత రహితులు; వారు చేపట్టిన ప్రాజక్టులకు ఆదియేగాని మధ్యాంతా లంటూ వుండవు.

సముద్రగుప్తుడి కాలంనాటి ఓడల్లో తెర చాపల కొయ్యలు మూడుండేవా నాలుగుండే వా—అన్న చరిత్రాత్మకమైన పరిశోధనను అమెరికాలోని అయోవా యూనివర్సిటీ వారు చేపట్టగా, వారి శోధనలో అరేబియా సము ద్రంలో 90 అక్షాంశ 680 దీర్ఘాంశాల దగ్గరున్న ఫెన్యువర్ ద్వీపం దగ్గర సముద్ర గర్భంలో సాక్షాత్తు సముద్రగుప్తుడి ఓడఒకటి మునిగిపోయి అట్టడుగున వున్నట్లుగా దాఖలాలు కన్పించాయి.

ఆ ఓడను సముద్ర గర్భం నుండి పైకి తేవ డానికీ ఆ యూనివర్సిటీ వారికి యునెస్కో వారు రెండు బిలియన్ల డాలర్లిచ్చారు. వారా పనికోసం అన్ని దేశాలలోను వెతకగా, దానిని చేపట్టడానికి, న్యూఢిల్లీ లోని ప్రాకన్ కార్ప వారు ఎన్నికయ్యారు. వీరు వెనకటికి ఒక హాలివుడ్ తారామణి ఉంగరం ఓడమీది నుండి జారి అట్లాంటిక్‌లో పడిపోగా అయ్యంగరమును తీసియున్నారు గనుక ఉంగరమే తీయగల్గిన వారు ఓడ తీయలేక పోతారా—అని యమెరి కనులు ఆ బృహత్తరమైన పనిని వీరికప్ప గించారు.

ప్రా.కన్. కార్ప వారు ఈ ప్రెస్టీజ్ ప్రాజక్టు నిమిత్తం ఒక వేరే 'సెల్' నెర్పాటు చేశారు దానిలో రకరకాల నిపుణులున్నారు పై తర గతి, మధ్య తరగతి ఉద్యోగాలు నాల్గువందల పన్నెండు మంది వుండగా క్రింది తరగతి వారు తొమ్మిది వందల ముగ్గురున్నారు. ఈతొమ్మిది వందల మందీ కలిసి ఆరు యూనియన్లు పెట్టు కని మూడు గో-స్లోలూ ఆరు సమ్మెలుగా వర్ధిల్లుతున్నారు.

వీరిలో నావికా సిబ్బంది విభాగంలో 'మేట్' అన్న ఒకానొక పదవిని పరిరక్షించిన రూల్స్ ప్రకారం ఆ మూడవ తరగతి పదవిలో ఉన్న వారికి ప్రతి ఏడాదీ వేసవి యూనిఫారాలు మూడు, శీతాకాలం యూనిఫారాలు రెండు, రెయిన్ కోటు ఒకటి, ఒక బూట్ల జతా యాజ మాన్యం ఇచ్చి తీరాలి. యూనిఫారం చొక్కా బొత్తాలు రంగు సరిలేదనో, బూట్ల లేసులు తెగి పోతున్నాయనో తీవ్రమైన చర్చలు, సమ్మెలు, లేబర్ కోర్టు పరిష్కారాలూ వింటివి జరిగివున్నాయి. కనుక యాజమాన్యం





వారి విషయంలో చాలా అప్రమత్త ... వుం టారు. అసలు విజాచికి ఆ కార్పొరేష ... చేయా ల్సిన- అసలు పనికన్న ఈ యూనిఫ ... చంటి బిడ్డల మా రాముము వర్ధడంలో వా ... ఎక్కువ కాలాన్ని వ్యయం చేస్తున్నారంటే ... ందులో ఆశ్చర్యం ఏమీలేదు....మనది ఉత్పా ... క కదా! వంక్షేమం ప్రధానమైన శ్రేయోరా ... ంకదా!

సరే.... కారే మేట్‌లో, వారేరీ ... ాటుల్ గట్టుకుని పోవంజాలిరే" అన్నట్లుగా ఎందరో మేట్ లయ్యారు. పొయ్యారు కాని పోయే కాలం లాగు వచ్చే కాలం వుండదు గదా.... అంచేత ప్రాకన్ కార్ప వారికి 1981 జనవరిలో ఒక అనూహ్యమైన సమస్య వచ్చిపడినది.

ఆ మేట్ పదవులు నాల్గుండగా అందులో ఒక దానికి హుకుంచంద్ —అని ఒక అజాను బాహువూ, సుదీర్ఘపాదుడూ ప్రవేశానన్ మీద వచ్చాడు. దాంతో ప్రాకన్ కార్ప వారి అరణ్య కాండ మొదలయింది.

హిమాలయాల్లో అప్పుడప్పుడు కనపడు తుంటాయని చెబుతుంటారే ఆ "యేటీ" పాద ముద్రలతో పోటీ పడే పరిమాణంలో హుకుంచంద్ పాదాలుండడంతో కథ మొదల యింది. యూనిఫారాలకు కావలసిన గుడ్డ, కుట్టుకూలి ఇస్తారు కనుక హుకుంచంద్ విష

# భూమ్మీద పాదం మోపుతావు

భూమ్మీద పాదం మోపుతావు
భూమ్మీద కళ్ళని మోపుతావు. కంటి  పాపుల్ని మోపుతావు
చూపుల్లో ఎగింపకుతున్న సముద్రాల్ని  పంపుతావు—
శరీరం భూమంతా అల్లుకుంటుంది
సహజంగా శరీరం భూమి రక్తం పొరల  నినదిస్తుంది
జవనాశ్వాలై దూకుతున్న రక్తం నర  చేతులెవడు ముంచుతాడు?
గిట్టల చప్పుళ్ళో, గర్జనలో భూమి తన  ంతా ఆక్రమించి
స్ప  ళ్లో యుద్ధాల్ని సృష్టించి—ఆలోచ  సానువుల్నిండా
ఏటవాలుగా ఎర్రవాగు  బాణాల్ని స  స్తాయి.
ఎవడు దున్నకుండానే, మంచు కరక్క  డానే
అస్తి పంజరాలు బయట పడతాయి, తె  ట్ట బడ్డ చేతులు
వీధుల కిరువైపులా తోరణాలు తోరణ  లుగా వే  ళ్ళడతాయి
దుఃఖమో, క్రోధమో, పగో విచిత్ర ధ  లుగా బయిల్పడతాయి
బజార్లో నడుస్తున్న నుదుటికి అకస్మా  గా ద్వార బంధం తగులుంది
తలెత్తి చూస్తే—ఏముంది ఎప్పుడో చ  సనీభవించిన కోరిక—
నడుస్తున్నాననుకున్న మనిషి ఏదో ఒక  అంగాన్ని మర్చిపోయి వస్తాడు
నడుస్తున్నప్పుడు సంకెళ్ళ శబ్దం వినబ  తుంది. ాము షె యి వంపులు మెరుస్తాయి
వోట్ల చిరునవ్వులు వినబడతాయి—అర్ధ  నగ్నంగా నిలబడి చెయెత్తి చేంబిలుస్తాయి
నడుస్తున్నప్పుడు — ఎప్పుడో స్మృతిప  దిరాల్లో బంధించబడ్డ అవమానాలు
బయల్పడతాయి.
నడుస్తున్నప్పుడు—తెగ్గోయబడ్డ నాలిక , విరగ్గొట్టబడ్డ మోకాళ్ళూ
నది యిసుక మీద మానభంగం చేయబ  హత్య చేయబడ్డ చవీరాణి ఆర్తి
గాల్లోని ప్రాణవాయువుతో మిళితమై  వహిస్తాయి
భూమ్మీద పాదం మోపుతావు
రక్తంతో భూమిని ముద్దిడుకుంటావు
తుపాకి శబ్దం వినబడుతుంది—చెట్లు నిలు  ల్లా వణికి పోతాయి
ఆకాశంలోకి పిట్టలు లేస్తాయి—అడివంత  అలజడిలో మునిగి పోతుంది
భూమ్మీద పాదం మోపుతావు
గోదావరి నిశ్శబ్దంగా ప్రవహిస్తూ వుం  ది
గోదావరి గర్భంలో రాళ్ళు నిదానంగా  దొర్లుతూ వుంటాయి
నీళ్ళలోనూ రాళ్ళలోనూ ఒక ఎర్రజీర  వ్యాపిస్తూ వుంటుంది
ఒడ్డునున్న రెల్లుగడ్డీ, చెట్టుకొమ్మా నీళ  మీద కాక వంగి ఒక నూత్న
వర్తమానాన్ని అందుకుంటాయి.
కత్తితో సూర్యుణ్ణి రెండుగా చీల్చగల  ?
అఖండ సూర్యుడు గోదావరి లోయంత  ప్రతిధ్వనిస్తుంటాడు
భూమ్మీద పాదం మోపినప్పుడే మనిషి  స్పందనాన్ని చూడగలవు
భూమ్మీద పాదం మోపినప్పుడే మనిషి  గ్జనల్ని వినగలవు
భూమ్మీద పాదం మోపినపుడే మనిషి  లి జంతువుని చూడగలవు
భూమ్మీద పాదం మోపినప్పుడే మనిషి  ర్వత సమూహాన్ని చూడగలవు
భూమ్మీద పాదం మోపినప్పుడే మనిషి  యుద్ధరంగ అంతరంగాన్ని చూడగలవు
తుపాకితో ఉద్యమ మానవుణ్ణి కూల్చగ  డా?
అఖండ మానవుడు మెలమెల్లగా ప్రపం  మంతా వ్యాపిస్తాడు—
భూమ్మీద పాదం మోపుతావు
భూమ్మీద కళ్ళని మోపుతావు—కంటి చ  పుల్ని మోపుతావు
చూపుల్లో ఎగర పడుతున్న క్రోధ సము  దాన్ని వంచుతావు

కె. శివారెడ్డి

యంలో ఏమీ సమస్య రాలేదు. రెయిన్‌కోట్లూ పెద్దవి వుంటాయి కాబట్టి సరిపోయింది. కాని అతడి పాదం సైజు 12 కావడం మాత్రం చరిత్రను సృష్టించింది

సిబ్బంది విభాగంవారు యథావిధిగా అందరి వివరాలతోపాటు హుకుంచంద్ వివరాలకూ తగిన పాదం మీద నాలుగేసి కాపీలుతీసి "యెమ్మే" వారికి " వారికి (అనగా మెటీరియల్స్ మేనేజ్‌మెంట్ వారికి) పంపారు.

"మిగతా వారికి అన్ని స్టాకులో వున్నవి. ఇస్తున్నాము" అని  స్తూ యెమ్మే వారు హుకుంచంద్ యూనిఫారం బట్టా, రెయిన్ కోటు వున్నాయి అని పేర్కొంటూ అతగాడి పాదాల సైజు మీద చిన్న వివరణ కోరారు.

ఈ ఘట్టంనుండి ఆయా ఉత్తరాలు, నోటింగులు చదివితేగాని ఈ హుకుంచంద్ పాదరక్షా యుగపు చారిత్రాత్మకత తెలియక పోవచ్చు

**(Here we go...)**

"సిబ్బంది శాఖవారు హుకుంచంద్ అనే మేట్ (III తరగతి) పాదం కొలతను 12 గా పేర్కొన్నారు. అందులో ఏదో చిన్న పొరపాటుందేమోనని సందేహంగా వుంది. కనుక అసలు కొలత "21 యా 12 యా?" అని స్పష్టంగా ఋజువు చేసుకుని రాయవలసింది-

ఇట్లు
అసిస్టెంట్ మె. మె.

"హుకుంచంద్ పాదం కొలత 12 యే! అనగా 10 ప్లస్ 2 యే! అనగా 5 ప్లస్ 7 యే! అనగా అక్షరాలా పన్నెండే! ఈ విషయంలో ఎటువంటి అస్పష్టత లేకుండా వుండేనిమిత్తం సదరు ఉద్యోగి కుడిపాదం ముద్రవున్న కాగితాన్ని పంపుతున్నాము, కనుక వెంటనే మేమేవారు 12 సైజు బూట్ల జతను సరఫరా చేయవలసినది. సిబ్బంది సంక్షేమ ఉపఅధికారి- అని జవాబు ఇచ్చారు

వారం కాకుండానే "సిసం" వారికి పత్రికాముఖంగా యూనియన్‌వారి ఆక్షేపణ ఒకటి

ప్రాకన్ కార్ప్‌లో సామ్రాజ్యవాదులూ, సి. ఇ. ఎ. ఏజంట్లూ ఉన్నారన్నది ప్రజా "తంత్ర" శక్తులందరికీ తెలిసినదే! వారు అమెరికానుండి నిధులు స్వీకరించటానికి అయోవా ప్రాజెక్టు ఒక్క తెరమాత్రమే. ఇటీవల ఒకానొక విషయంలో ఒకానొక పాదముద్ర తీయవలసి వచ్చినప్పుడు దక్షిణ పాదముద్రే తీశారుగాని వామపాదంముద్రకాదు. ఇదివారి "రైటిస్ట్" మొగ్గుకు తాజా ఉదాహరణ మాత్రమే!

సిసం వారీ ప్రకటన గురించి ఏంచేద్దామా అనుకుంటుండగానే 'మేమే' వారినుంచి 'టాప్ ప్రియారిటీ' వుత్తరం వచ్చింది.

అందులో.... హుకుంచంద్ యూనిఫారం బూట్ల విషయమై తెలియజేయడం ఏమనగా "మీ ఫ....లా....నా.... వుత్తరంలో అతడి పాదాల కొలత 12 అని రాసివున్నారు. కాని అట్టి కొలతగల బూట్లు స్టాకులో లేవు. అయి

నప్పటికీ 5 ప్లస్ 7 అని మీ పైన చెప్పిన
నాల్గవ పంక్తిలో రాసిన ప్రకారము 5 నె
7 నంబర్ కొలత బూట్లు చెరి ఒక జత
వున్నాయి. పంపమన్నచో పంపెదము."

ఈ ఉత్తరం చూసిన సిబ్బంది సం
గుమాస్తా దానికో నోట్ రాశాడు.... ఆ
చివర "....పై కారణాలవలన 12వ నె
బూట్లు ఒక జతకు బదులుగా 5వ నె
7వ నెంబరు బూట్ల జతలను, మేమే
సరివోమేరకు తీసుకోవచ్చునని సి
చేయటమయినది.

సీ. సం అ ఆమోదం నిమిత్తం
రాశాడు. ఆ సీ సం అ (సీనియర్ సం
అధికారి)కి ఒళ్ళు మండిపోయింది ఆ
ప్రక్కన మార్జిన్‌లో కోపంతో పెన్సిల
"ఆ 12 నెంబర్ వారాలను 7 నెం
తగ్గించమని సీ ఎమ్ టకు రాస్తే
జత బూట్ల ఖర్చు మిగులుతుంది కద
అని గీకాడు. ఈలోగా ఇంకో ఆఫీస
మీటింగుకు టయిమయిపోయిందని అ
ఫోన్ వస్తే ఆ ఫైలు అక్కడవదిలేసి వెళ్ళిపోయ


ఈలోగా ఫ్యాన్ వస్తే ఆ ఫైలు మీద
గాలేసో రాని పుండకం చూసి చకచక
ఆ 5ప్లస్7 గుమాస్తాకు తీసుకెళ్ళి ఇచ్చే
ఆ గుమాస్తా "అన్యాయమే అవసరం ము"
అని నమ్మిన వాడవడం చేత వెంటనే
(చీఫ్ మెడికల్ ఆఫీసర్)కు ఒక
గాశాడు.

"ఫలానా ఫలానా కారణాల
ఫలానా పెషన్ ను అనుసరించి, ఫలాన
సూచన మేరకు ఫలానా మేల్ యొక్క
కొలతలు 13 నుండి 5కు, 7కు తగ్గిం
వరకు—" అని రాసి ఆ మెమో
సీ సం అ కు ఆమోదానికి పంపాడు.

రెండు గంటల పోలాలోపల మీద
పొల్గొన్న, 100 డిగ్రీల ఎండలో
స్కూటర్ వాడవగా దానివెలాగ
కుని, చచ్చి కాయంగల విన్న్నా
సీసం ఆ గదిలోకి ఆయన పెట్టగానే
కనబడిన ఈ మెమో చూడగానే పళ్ళు
కొరికి "యూ బ్లడీ కన్నర్న్!" అని
అరిచి ఆ ఫైలును దూరంగా విసిరేశాడు

వరండాలోకి ఈ ఫైలు తనంతట
ఎలా ఎగిరి వచ్చింది చెప్మా అని
పొట్లు పడుతున్న ఫ్యాన్ చక్రవర్తి
వచ్చి చూసేసరికి సీసం కుర్చీలో విలవిల
కుంటున్నాడు.

పది నిముషాల్లో అక్కడకు వచ్చిన
అతడిని పరీక్షచేసి ఇంటెన్సివ్ కో
యూనిట్ లోకి చేర్చుకుం టూ—
డైరెక్టర్‌తో చెప్పాడు. "ఇందుకనే
చెబుతుంటాము....ఈ ఫైళ్ళూ అవీ వ
సీరియస్‌గా చదివితే ఆయుక్షీణమండీ.. పై నా
క్రిందా రెండేసి పంక్తులు చదివి, మ
వాడినంతకం పుంటే మనమూ పెట్టేస్తే




వెళ్ళి పోతుంది. ఆరోగ్యమూ బాగుంటుంది అని చెబుతూనే వుంటాను కానీ ఈ గాంధీ యుగం మనుషులంతా వున్నారు—" అన్నాడు.

"యూ ఆర్ వెరీ కరెక్ట్ చీఫ్... నా హెల్తు చూడండి ఎలా వుందో"—అన్నాడు సిడై

పది రోజుల తర్వాత "బూట్లు ఇవ్వనందున నావిధి నిర్వహణకు తీవ్ర ఆటంకం కల్గుతున్నది గనుక వెంటనే సదరు బూట్లివ్వకపోతే కర్తవ్య పాలనలో లోపం కల్గవచ్చును. అటువంటి పరిస్థితిలో నన్ను నిందించి ప్రయోజనం వుండదు." అని హుకుంచంద్ రాసిన మహజర్ వచ్చేసరికి మళ్ళీ సిబ్బంది విభాగంలో కొంత సంచలనం కల్గింది.

వెంటనే ఆవిషయంవున్న ఫైలు ఏమయింది అని వెతికితే అది దొరకలేదు. తను పైన రాసి పెట్టానని ఆతర్వాత ఏమయిందో తెలియదని 5ప్లస్7 గుమాస్తా చెప్పాడు. ఎంత వెతికినా అది దొరకలేదు. దీనిలో యూనియన్‌వారి కుట్ర వుండేమోనని సిడై అనుమానించాడు. కాని గుండెపోటు రావడానికి నిముషం ముందో సీసం విసిరేయగా ఫ్యాన్ చక్రవర్తి పాదాల వద్ద పడిన ఫైలు ఆ వరండాలోనే వుండిపోగా దానిని సాయంకాలం డ్యూటీ స్వీపర్ చిమ్మి తీసుకెళ్ళి మిగతా చెత్తతోబాటు తగల బెట్టాడని ఎవరికీ తెలియదు.

అప్పుడు 5ప్లస్7కు సిడై ఆదేశం ఇచ్చాడు. ఆమేరకతడు వారం రోజులు ఓవర్ టైమ్ చేసి చేసి "మెమే" విభాగంలో ఈ హుకుంచంద్ బూట్ల తాలూకు ఉత్తర ప్రత్యుత్తరాలన్నిటికీ నకళ్ళు తీసుకుని మళ్ళీ ఫైలును పునః సృష్టించాడు.

మళ్ళీ కథ అక్కడే మొదలయింది. కాని హుకుంచంద్ పాదాలకు 5 నెంబరుదీ, 7 నెంబరుదీ రెండు జతలు ఇవ్వవచ్చునా అన్న నోట్ మీద ఈసారి సాక్షాత్తు సిడై—(మరి వారే ఆ విభాగానికి అధిపతి) గారే ఆర్డరు వేశారు.

"చీఫ్ మెమేతో ఈ విషయాన్ని సవివరంగా చర్చించిన తర్వాత సాధారణంగా మనిండియాలో ఈ కొలతగల జోళ్ళు దొరకవుగాక దొరకవు అని స్పష్టమయింది, ఇది చాల సెన్సిటివ్ విషయం గనుక ఇటువంటి సరుకు కోసం లండన్, వాషింగ్‌టన్, మాస్కో, పారిస్, బాన్, ఢిల్లీ, వంటి ప్రధాన నగరాలలో గల ప్రముఖ దినపత్రికలలో ఒక గ్లోబల్ టెండర్ ప్రకటించవలసినదిగా తోస్తున్నది. కంట్రోలర్ (C) ఆఫ్ (O) మానిటరీ (M) అఫెయిర్స్, (A) వారు ఈ కేసులో తర్వాత చర్యకు వెంటనే తీసుకోవలసినది—" అని ఆర్డరు వేసి సిడై ఢిల్లీకి వెళ్ళిపోయారు తన ప్రమోషన్ కేసు గమనించు కోవడానికోసం.

కోమా గారు చాల జాగ్రత్త మనిషి, ఒక కేల్కులేటర్‌నూ ఇద్దరు సహాయక కోమ, దగ్గర పెట్టుకుని ఈ కేసును జాగ్రత్తగా పరిశీలించారు. గ్లోబల్ టెండర్ ప్రకటనలకు ఒక లక్షా నలభై ఎనిమిదివేల రూపాయలు- అవుతోంది....అని అంచనా వేశారు. ఈ లోగా ఆ గదిలోకి వచ్చిన ఉ (ప) కోమా-"సార్ ఈ కేసులో ఫారిన్ ఎక్స్‌చేంజ్ కావల్సి వుంటుంది సార్! అన్నాడు ఆ ఉకోమా అఘటన ఘటనా సమర్థుడు లక్ష డాలర్ల ఫారిన్ ఎక్సేంజి వున్న కేసుని నిముషాల మీద పాస్ చేయించగలడు. రెండు రూపాయల రబ్బరు స్టాంపు బిల్లును ఆరువారాలపాటు పరీక్షించి పదమూడు చక్కటి, చిక్కటి అభ్యంతరాలను రూపొందించనూ గలడు. ఈ లీలలకు కారణాలు అనేకం వుంటాయి. అవి అనుభవం మీద

**పండగా?**

కాల్చేవారు
కాలుస్తున్నారు!
కాలేవారు
కాలుతున్నారు!!

**కందాళై రామానుజాచార్య**

గాని అర్థం కానేరవు.

అందువలననే అన్ని విషయాలలో, కోమా యొక్క అసాధారణ ప్రజ్ఞాపాటవాల, తిరుగు లేని నమ్మకంవున్న కోమా, సకోమాల అతడి సలహా మేరకు నోట్ రాసి మేనేజింగ్ డైరెక్టర్ నుండి ఫారిన్ ఎక్స్చేంజి క్లియరెన్స్ తెప్పించాడు

ఇదంతా విని ఆమెమ్మే— "అయ్యో.... ఈ పాటి దానికి గ్లోబల్ టెండర్ ఎందుకండీ, మీ కోమా ప్రతినిధి ఒకరు, మీ మెమే ప్రతినిధి ఒకరు. సిబ్బంది ప్రతినిధి ఒకరు, కలిసి ఒక త్రిసభ్య "స్పాట్ పర్చేస్ కమిటి" వేస్తే, హాయిగా వెళ్ళి ఆ లండనులో అవి రాసి ఏకంగా కొటేషన్లు తీసుకుని సరకు తెచ్చే పనికదా" అని వాపోయాడు.

"హన్నా ఎంత ఘోరం జరిగిపోయింది" అని ఉకోమాలు చాలా సిన్సియర్‌గా బాధ పడిపోయారు.

"కాని ఇలాంటి విజిట్లకు పి. యం.గా రొప్పుకోరు" అని కోమా మందలించేసరికి ఉకోమాలు తేరుకున్నారు.

చకచక అకోమాచేత ప్రకటన తయారు చేయించి ప్రపంచ వ్యాప్తంగా విడుదలచేశారు.

ఈ విధంగా విడుదలయిన గ్లోబల్ టెండర్ ప్రకటన నెం. 86/AD/4837ల చూచిన తర్వాతే అహోబలరావు అంతరంగంలో కల కలం బయలుదేరింది.

ం ం ం

ఇంతకూ హుకుంచంద్ పాదాలకు 12వ నెంబర్ బూట్లు దొరికేనా?

లేదు.

మరి సమస్య ఎలా తీరింది?

యాజమాన్యంలోని సిబ్బంది విభాగంలో ఐన్‌స్టీన్లు, అపర బృహస్పతులు గదికి నలుగురు చొప్పున వుంటారు. వారే దీనిని తీర్చారు, ఎలాగ? హుకుంచంద్ బూట్ల విషయమై ఆరింట అయిదు యూనియన్లు ఏకాభిప్రాయా నికి వచ్చి సమ్మె నోటీసు యిచ్చారు.

సిబ్బంది క్షీరసాగరంలో హాలాహలం బయలుదేరింది. అప్పుడు 5 ప్లస్ 7 గుమాస్తా ఒక బ్రిల్లియంట్ అయిడియాను సమర్పించాడు "మేట్ పదవికి అయితే యాజమాన్యం తప్పని సరిగా బూట్లు ఇవ్వాలి. కాని దాని పైపదవి అయిన 'సీనియర్ మేట్' కయితే యాజ మాన్యం బూట జత ఇవ్వాలి అన్న రూలు లేదు. కనుక హుకుంచంద్‌కు ఇతర ప్రతా యోగ్యతలు చాలకున్నా, వాటన్నిటినీ వైవ్ చేసి అతడిని 'సీనియర్ మెట్'గా ప్రమోట్ చేస్తే ఈ సమస్య తీరుతుంది-"

యాజమాన్యం వారావిధంగా హుకుం చంద్‌ని ప్రమోట్ చేసి గండం గడిచి బయట పడ్డారు. అంతేకాదు— ఇంత చిక్కుసమస్య నింత అవలీలగా పరిష్కరించిన 5 ప్లస్ 7 కున్నూ 'అసిసంల'గా ప్రమోషనిచ్చేసి తమ ధర్మాన్ని నిర్వర్తించారు.

ఆ విధంగా ఆ బ్రాంకన్ కార్పులో అందరూ పాదాలూ పాదరక్షలూ వలె అన్యోన్యంగా, ఆనందంగా జీవిస్తూ ఉన్నారు!

[పాఠకా! ఇదంతా చదివి ఇది కథ అను కున్నా,— "అయ్యో! రోడ్డుపక్క కాబ్లర్‌తో చెప్పితే వాడా పదకొండో నెంబర్ బూట్లు కుట్టించవచ్చు కదా-" అనుకున్నా — నువ్వీ భారతదేశంలో వుండతగవు నాయనా, తగవు—]

✻

(అంకితం: కలిసినప్పుడల్లా "ఆ ఫైలేదీ?" అని అడిగే కెప్టెన్ కె. పి. రెడ్డికి!)


గ్రామ్స్: ఏషియాటిక్

ఫోన్స్: ఆఫీస్-76365
మేనేజింగ్ పార్టనర్-77560

**ఏషియాటిక్ ట్రేడర్స్** (రిజిష్టర్డ్)

ఫార్మస్యూటికల్ డిస్ట్రిబ్యూటర్స్

కాంగ్రెస్ ఆఫీస్ రోడ్,
బకింగ్‌హామ్‌పేట పోస్టు

పి. బి. నెం. 324,
విజయవాడ 520002

✻

డిస్ట్రిబ్యూటరు ఫర్:

ఎబ్బోట్ లేబరేటరీస్ (ఇండియా) ప్రైవేట్ లి., బొంబాయి.
హోక్స్ట్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, బొంబాయి.
రూస్సెల్ ఫార్మస్యూటికల్స్ (ఇండియా) లిమిటెడ్, బొంబాయి.
డ్యుఫార్-ఇంటర్‌ఫ్రాన్ లిమిటెడ్, బొంబాయి.
యం. ఐ. పి. లేబరేటరీస్, బెంగుళూరు.
ఎబర్స్ ఫార్మస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి.